

5

## పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 228 మంగళవారం 2 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

## మక్తల్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు**

**దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా**

**గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం**

**ఉమ్మడి ఎపిలోనూ..తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం**

**కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా**

**సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది**



నారాయణపేట,**డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు**మిగతాది 2లో...**




# విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

## మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

న్యూఢిల్లీ,**డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు.
**మిగతాది 2లో...**

## తిరుమల పరకామణి కేసు

**నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక**



తిరుపతి, **డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ **మిగతాది 2లో...**

## 'సంచార్ సాథీ' యాప్

### కొత్త స్మార్ట్‌ఫోన్లలో తప్పనిసరి

**ఈ యాప్‌ను వినియోగదారులు డిలీట్ చేయడం సాధ్యం కాదు**

**సైబర్ నేరాలు, ఫోన్ల దొంగతనాలను అరికట్టడమే లక్ష్యం**

**డిసెంబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి**

**యాపిల్ వంటి సంస్థల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం**

**డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో 'సంచార్ సాథీ' అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను **మిగతా 2లో...**




## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

**హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు**

**రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం**



**2లో.**

## విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కాంకు తెర

**కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు**

**విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?**

**ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



**2లో.**

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

**సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ**




**2లో.**

## ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

**: ఖర్గే, జైరాం రమేశ్ ఫైర్**

**శీతాకాల సమావేశాల తొలిరోజే విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు**

**గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ**

**బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ**



**2లో.**

## హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

**9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం**

**గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి -ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా**



హైదరాబాద్, **డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు **మిగతాది 2లో...**

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

**హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ**



హైదరాబాద్,**డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల **మిగతాది 2లో...**

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం




## ముంబైలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేశ్

**ఏపీని దేశంలోనే ఉత్తమ సినిమా షూటింగ్ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని వెల్లడి**

**ప్రపంచస్థాయిలో తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోందని వ్యాఖ్య**

**రాష్ట్ర సినిమాటోగ్రఫీలో ఒక నూతన శకం ప్రారంభమైందని స్పష్టం**

**డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా ఒక గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందుతున్న ఈ తరుణంలో, రాష్ట్ర సినిమాటోగ్రఫీ రంగంలో ఒక నూతన శకం ప్రారంభమైందని ఆయన అన్నారు.**మిగతా 2లో...**

## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన మరో 15 కుటుంబాలు



**సత్తుపల్లి/డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం సదాశివునిపేట గ్రామానికి చెందిన దుబ్బాక చందు%-%యశోద దంపతులు, వారితో పాటు మరో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య దుబ్బాక చందు యశోద ను సదాశివునిపేట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, షేక్ రఫీ, మల్లూరు అంకంరాజు, అద్దంకి అనిల్, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటరామయ్య, పర్స కృష్ణ, సుబ్బారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలలో
# టిడిపి పూర్వ వైభవం చూడాలి

**ఖమ్మంబ్యూరో/ డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త):** స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరాభిమాని ఖమ్మం జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు వనమా వాసు , తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని రావాలని దృఢ సంకల్పంతో పలు గ్రామాలకు పార్టీ దిమ్మలు నిర్మించుటకు తన వంతు సహాయంగా కొద్దో గొప్పో ఆర్థిక సహాయం అందిస్తానని తెలియజేశారు, గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా పార్టీ అభివృద్ధి కోసం వారు చేస్తానన్న ఈ చిన్న పనికి టీడీపీ అభిమానులకు సంతోషమే టీడీపీ పార్టీ దిమ్మెలు స్థాపించి పార్టీని బలోపితం చేయాలని గ్రామశాఖ నాయకులను పార్టీ అభిమానులు కోరుతున్నారు.



## తల్లాడలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




**తల్లాడ/డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది. సత్తుపల్లి డిప్యూటీ డిఎమ్మెచ్ఓ డాక్టర్ ప్రదీప్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై, ఎయిడ్స్ నివారణ అవశ్యకతపై పేషెంట్లకు విపులంగా వివరించారు.
అపరిచితులతో లైంగిక సంబంధాలు, పరీక్షించని రక్త మార్పిడి, శుభ్రం కాని సిరంజీల వినియోగం, గర్భిణీ స్త్రీ నుండి గర్భంలో ఉన్న బిడ్డకు వంటి కారణాల వల్ల హెచ్ఐవి వ్యాధి సోకుతుందని అన్నారు. వ్యాధి నివారణకు అపరిచితులతో సంబంధాలు పెట్టుకోవడం మానుకోవాలని, కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన రక్తపరీక్ష కేంద్రాల నుండి మాత్రమే రక్తం తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతి గర్భిణీ స్త్రీ ఆమె భర్తతో కలిసిగర్భం తెలిసిన వెంటనే రక్తపరీక్ష చేయించుకోవడం ఎంతో కీలకమని గుర్తుచేశారు. అలా చేస్తే పుట్టబోయే శిశువుకు హెచ్ఐవి వ్యాధి సంక్రమించే ప్రమాదం తప్పుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు:"నిశ్శబ్దాన్ని చేదిద్దాం- ఎయిడ్స్‌పై చర్చిద్దాం","ఎయిడ్స్ వ్యాధిని ద్వేషించాలి రోగులను కాదు","రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి","ఆరోగ్యమే మహాభాగ్యం","మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మౌనిక, సత్తుపల్లి డివిజన్ సిహెచ్ఓ యాకయ్య, వేణుగోపాల్, హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, ఝాన్సీ, లక్ష్మి, భద్రమ్మ, కళావతి, రామలక్ష్మి, కృష్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రాశి భూమి ఆక్రమణ, ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**వేంసూర్/డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం పరిది కుంచపర్తి గ్రామంలో ఉన్న గ్రామ రాశి భూమి ఆక్రమణ కు గురవుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు దానిని కాపాడేందుకు చర్యలు చేపట్టారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఈ భూముల పరిధి గుర్తించి, జరుగుచున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే నంబర్ 91 లో గల 135 ఎకరాల భూమి కి సరిహద్దులు నిర్ణయించి, నాలుగు అడుగులు లోతు, మూడు అడుగులు వెడల్పు తో కాలువ తవ్వే పనులు జరుగుతున్నాయి. ఇతర సర్వే నంబర్ల లోని భూములను కూడా వెలికితీయాలని సబ్ కలెక్టర్ సర్వేయర్ ను ఆదేశించారు.

## వైరా ఎఫ్ ఎ సి తాసిల్దార్ గా
## సురేష్ బాబుకు బాధ్యతలు



**వైరా/డిసెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు సెలవుపై వెళ్లడంతో డిప్యూటీ తాహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ బాబుకు ఫుల్ ఎడిషనల్ ఛార్జ్(ఏప్ ఏసి)గా బాధ్యతలు అప్పగించారు .ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికే డిప్యూటీ తాహసిల్దార్ గా మండలంలో మంచి పేరు తెచ్చుకున్న సురేష్ బాబు ఎప్ ఏ సి బాధ్యతలు చేపట్టడం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తారని పలువురు తెలుపుతున్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో సత్తా చాటిన దీపిక



**రాయపర్తి/ డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త)** రాష్ట్ర స్థాయి చెస్ పోటీలో టాప్ టెన్ లో నిలిచి దీపిక సత్తా చాటింది. వనపర్తి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో మండలం లోని కొత్తూరు గ్రామానికి చెందిన బొమ్మిదేని చంద్రశేఖర్, శ్యామల దంపతుల కుమార్తె బొమ్మిదేని దీపిక ప్రతిభ కనబర్చి టాప్ టెన్ లో నిలిచారు. ప్రతిభ కనబర్చిన ఆమెను పలువురు అభినందించారు. చెస్ లో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

# సమన్వయంతో పనిచేయండి

### డీసీసీ అధ్యక్షుడికి మంత్రి బట్టి ,తుమ్మల,పొంగులేటి పిలుపు



**ఖమ్మంబ్యూరో/డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

## కాటేపల్లి ని పరామర్శించిన సండ్ర



**తల్లాడ/డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల అనారోగ్యానికి గురైఖమ్మం హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని కల్లూరు లోని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు మున్సిపాలిటీ, కల్లూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య జిల్లా యువజన మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను ఈ రోజు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, యోగ క్షేమాలు తెలుసుకొని, ఆరోగ్యం కొరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి నాయకులు కట్టా.అజయ్ బాబు, లక్కినేని.రఘు, మేకల కృష్ణ, కాటేపల్లి రజనీకాంత్ చారు గుండ్ల సందీప్ కమ్లి, టైలర్ ప్రసాద్ కొరకొప్పు ప్రసాద్,రావుఫ్, దార్ల.నర్సింహా రావు, జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, సిహెచ్ కిరణ్ సామేలు ఏనుగుల అంజి, మౌర్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు



**రాయపర్తి/డిసెంబర్ 1 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గట్టికల్ గ్రామంలో గౌడ్ కులస్థుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహొూత్సవాలు గౌడ కులస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు.గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు మెరుగు ప్రభాకర్ సారథ్యంలో స్వామి వారి కళ్యాణం తో పాటు వనం ఎల్లమ్మ,వనం మైసమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు జరుపుతున్నారు.సోమవారం స్వామి వారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.



## పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

### జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో తుమ్మల చర్చలు

హైదరాబాద్,డిసెంబర్1(ఆర్ఎన్ఎ): పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకించడంతో ఇటీవల కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యపై దృష్టి సారించి.. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో పలు దఫాలుగా చర్చలు నిర్వహించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో మాట్లాడి.. నిబంధనల్లో మార్పులు చేసేందుకు అంగీకరించేలా ఒప్పించారు. దీంతో రాష్ట్రంలో నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ మొత్తం 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించింది. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ఇకపై సీసీఐ, జిన్నింగ్ మిల్లులు పనిచేస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## పారదర్శకంగా జరుగుతున్న ఉపాధి హామీ
# 16 వ విడత సామాజిక తనిఖీలు

**పని కాడ,ఇంటి కాడ వారే"**

**5 కోట్ల 65 లక్షల 47 వేల 430 పై విచారణ"**

**నిస్సందేహంగా నిజాన్ని చెప్పండి ప్రజలారా**

**ఎంపీడీఓ దారెల్లి కావ్య**

**ఒక్క పైసా అవినీతికి తావు ఉండదు**

**వేంసూరు/డిసెంబర్1(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలోని పల్లెల్లో 2024-2025 ఆర్థిక ఏడాది లో జరిగిన ఉపాధిహామీ పనులకు చెందిన 16 వ విడత సామాజిక తనిఖీలు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయి.ఎక్కడ చూసినా అనగా కూలీల ఇంటి కాడ"పని జరిగిన ప్రదేశాలలో ఉపాధిహామీ తనిఖీ సిబ్బందే అగుపిస్తున్నారు.కూలీల నుండి నిజాన్ని రాబట్టడానికి కుస్తీ పడుతున్నారు.
మునుపెన్నడూ లేని పద్ధతిలో సామాజిక తనిఖీ చేసే దానికి 17 మంది డిఆర్పి లు,ఇద్దరు ఎస్ ఆర్ పి లు ఇంటింటికి చలి గాలులను సైతం లెక్కచేయకుండా తిరుగుతున్నారు.ఇట్టి విషయమై యువ ఎంపీడీఓ దారెల్లి కావ్య ను నేటి ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి మల్లూరు చంద్రశేఖర్ వివరణ కోరగా ఆమె స్పందించారు.16 వ రౌండ్ సోషల్ ఆడిట్ లో కూలీల వేతనాలకు సంబంధించి 5 కోట్ల39 లక్షల 38 వేల 464 రూపాయలకు,మెటీరియల్ కు సంబంధించి 26 లక్షల 08 వేల 966 రూపాయలకు మొత్తంగా చూస్తే 05 కోట్ల 65 లక్షల47 వేల 430 రూపాయల ఖర్చుకు చెందిన వివరాలపై ఆడిట్ జరుగుతుందని ఆమె తెలిపారు.మొత్తం02 లక్షల 58 వేల826 పనిదినాలకు,536 పనులకు చెందిన వాటిపై క్షేత్రస్థాయిలో రాజకీయాలకతీతంగా సోషల్ ఆడిట్ సిబ్బంది విచారణ చేస్తున్నట్లు కావ్య స్పష్టం చేశారు.నిస్సందేహంగ ప్రజలు బాధ్యతగా నిజాలను ఆడిట్ సిబ్బందికి తెలపాలని కావ్య ప్రజలను కోరారు.అనంతరం ఉపాధిహామీ అదనపు కార్యక్రమ అధికారి(ఏపిఓ) పోతురాజు విజయ్ బాబు ను వివరణ అడగగా ఒక్క పైసా అవినీతికి తావు ఉండదని నిరంతరం పేదల శ్రేయస్సుకు సిబ్బంది ఐక్యమత్యంగా పని చేశామని లోపాలు ఉంటే తెలిపితే సరి చేసుకొని పథకం లక్ష్యం కోసం పని చేస్తామని తెలిపారు.





# అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన ఘనపూర్ ముదిరాజులు



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ లోని అమరవీల స్తూపం వద్ద సోమవారం రోజున స్టేషన్ ఘనపూర్ ముదిరాజులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీసు కిష్టయ్యకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలి ఉద్యమంలో విద్యార్థులు బలిదానం చేస్తుంటే చూస్తూ తట్టుకోలేక పోలీసు దెబ్బలకు తెలం గాణ ఉద్యమకారులను కొడుతుంటే చూస్తూ తట్టుకో లేక తెలంగాణ ఉద్యమం ఉధృత సమయంలో తెలం గాణ కోసం తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మ బలిదానం చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు త్యాగాల బాట వేశాడన్నారు.పోలీసు శాఖలో ఎన్నో అవార్డులు, రివార్డులు తీసుకొని 19 సంవత్సరాల సర్వీసు ఉన్నా కూడా లెక్క చేయకుండా విద్యార్థుల బలిదానాలు చూస్తూ స్పందించిన ముదిరాజు ముద్దుబిడ్డ అయినా అమరుడు పోలీసు కిష్టయ్య ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది అన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ నాయకత్వంలో స్టేషన్ ఘనాపూర్ కుచెందిన మాజీ ఉమ్మడి జిల్లా యువజన అధ్యక్షుడు పెసరు సారయ్య, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, పొన్నం రాజయ్య, పిట్టల మల్లేష్, పిట్టల చంద్రయ్య, పొన్నం నాగరాజు, శీను తదితరులు పాల్గొ ని నివాళులు అర్పించారు.

# పోలీస్ కిష్టయ్యముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దాం

## -ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య

**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 1(జర్నలిస్ట్ వార్త) :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఆశయాలను కొనసాగిద్దా మని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ అన్నారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన విభాగంకార్యదర్శి గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ సంస్మరణ దిన కార్యక్రమ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యా రు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని అన్నారు.పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతిని పురస్క రించుకొని, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన తుపాకితో కాల్చుకొని



మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అని, ఆయన మరణ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు. తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ఎమ్మెల్సీ ముదిరాజ్ మహాసభరాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశానుసారం గ్రామ గ్రామాన మండలాల్లో నియోజక వర్గ స్థాయిలో,జిల్లా స్థాయిలో పోలీస్ కిష్టయ్యముదిరాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన ప్రతి గ్రామ, మండల,నియోజకవర్గ ప్రతిని ధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ కిష్ట య్య జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించాలని,అంతేకాకుండా ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని,శివుని పల్లి ముదిరాజ్ కుల బంధువుల కోరిక మేరకు శివుని పల్లి కుంట కట్టవద్ద కూడా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి విగ్రహ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఘనపూర్ స్టేషన్ మండల కార్య దర్శి మునిగల రాజు ముదిరాజ్, శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధానకార్యదర్శి చెన్నూ రి వెంకటేశ్వర్లు ముదిరాజ్, కుల సంఘ నాయకులు చిక్కుడు రమేష్,పిట్టల శంకర్,పెద్దమ్మతల్లి దేవాలయ గుడి ప్రధాన కార్యదర్శి కొండ వేణు,ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు శాగ సురేష్ ముదిరాజ్, పిట్టల అనిల్ ముదిరాజ్, రేగుల శ్రీకాంత్ ముదిరాజ్, దారం నాగరాజు ముదిరాజ్, చిక్కుడు అజయ్ ముది రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజనీతి శాస్త్ర జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ





**హనుమకొండ/డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరి 16, 17 తేదీల్లో "పోపులిస్ట్ పాలసీస్ ఇన్ పోస్ట్ లిబరలైజేషన్ ఇండియా" (సరళీకరణ అనంతరం భారతదేశంలో జనరంజక విధానాలు) అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ నిర్వహించనున్నారు. ఈ సెమినార్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రావు ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా వీసీ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ,
"1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో అమలైన మిశ్ర ఆర్థిక వ్యవస్థ ప్రజల అభివృద్ధికి పూర్తిగా దోహదం చేయలేదు. గ్లోబల్ మార్పులకు అనుగుణంగా



దేశం సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ రంగానికి ప్రత్యామ్నాయంగా ప్రైవేటు రంగాన్ని ప్రధానంగా ప్రోత్సహిస్తూ పారిశ్రామిక విధానాలు ముందుకెళ్తున్నాయి. ఇదే సమయంలో రాజకీయ లబ్ధి కోసం కొన్ని ప్రజారంగ విధానాలను అమలు చేసే ధోరణి పెరుగుతోంది. ఈ విధానాలపై దేశవ్యాప్తంగా లోతైన చర్చ అవసరం. దేశంలోని యూనివర్సిటీలు ఈ సెమినార్‌లో పాల్గొని కేంద్రానికి విధాన రూపకల్పనపై నివేదిక పంపితే ఎంతో ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూజీసీ కోఆర్డినేటర్ ఆచార్య రాగడి మల్లికార్జున రెడ్డి, సామాజిక శాస్త్రాల డీన్ ఆచార్య బానోతు సురేష్ లాల్, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్, పరీక్షల నియంత్రకుడు ఆచార్య కట్ల రాజేందర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సోమలింగం, కళ్లేపల్లి ప్రశాంత్, గుండు సురేష్, పరిశోధక -విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్ పేట

## కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు

హైదరాబాద్, **డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. దిల్లీలోని ఘాజీపుర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక పక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు. ఈ అన్ని ప్రమాణాలలో శామీర్‌పేట్ స్టేషన్ ప్రతిభ కనబర్చడం ద్వారా దేశంలో ఏడో అత్యుత్తమ స్టేషన్‌గా, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన ఈ ఘనత పట్ల ఆ స్టేషన్ సిబ్బందికి ఉన్నతాధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డితో పాటు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్.. మొత్తం సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ పక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం.

----------

# హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ

## గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూకు సిద్ధం

హైదరాబాద్, **డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగు తున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ రూపొందించనున్నారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అజయ్ దేవ్‌గన్ ఎంఓయూ కుదుర్చుకో నున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ గ్రూప్ ముందుకు వచ్చింది. వెంటారా కన్జర్వేటరీ నిర్మించేందుకు రిలయన్స్ ఆసక్తిగా ఉంది. వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహకం అందించనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ స్పందన లభిస్తోంది. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఫుడ్‌లింక్ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేయబోతోంది. రూ. 3,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో మూడు లగ్జరీ హోటల్స్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది.

# ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో వసూళ్లు

## ఎపికి చెందిన శ్రీను తదితరుల ముఠా అరెస్ట్

వరంగల్, **డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి మంగళ శ్రీను అలియాస్ వాసు(45)ని సత్యసాయి పుట్టపర్తి జిల్లా వేలమద్ది గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మిగతావారు కర్ణాటకకు చెందినవారిగా గుర్తించారు. ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్.. ప్రభుత్వ శాఖల్లోని ఉన్నత పదవులో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసేవాడు. మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది అని బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరించి సుమారు రూ.9.96 లక్షలు వివిధ మార్గాల్లో దోచుకున్నాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే 2002లో ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలు మొదలుపెట్టిన శ్రీనివాస్.. ఆ తర్వాత నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతంలో జరిగిన పలు చోరీ కేసుల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యుల్ని టార్గెట్‌గా చేసుకొని వారిని బెదిరించి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడ్డాడు. సుమారు 50 కేసుల్లో నిందితుడిగా ఉండటంతో పోలీసులు అతడిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించారు. అయినా తన వ్యవహార శైలిని మార్చుకోని శ్రీనివాస్.. జైలు నుంచి విడుదలయ్యాక కర్ణాటకలోని బెంగుళూరు, ఏపీలోని రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టయి మరోసారి జైలుకెళ్లాడు. మళ్లీ విడుదలై సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంతో నకిలీ ఏసీబీ డీఎస్పీగా అవతారమెత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరించి సుమారు రూ.50 లక్షలకు పైగా దోపిడీ చేశాడు.

--------

# కులాంతర ప్రేమ వివాహం

## - ధర్మసాగర్‌లో కొత్త చర్చగా అనిత నామినేషన్



ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మర్రిపల్లి అనిత





**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్1(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామం సోమవారం రాజకీయ రంగంలో కదలికలు ముమ్మరంగా కనిపించాయి. సర్పంచ్ పదవికి మర్రిపల్లి అనిత నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామం మొత్తం కొత్త చర్చలతో మార్మోగింది. నామినేషన్ కేంద్రం వద్దనే ప్రజల రద్దీ కనిపించింది.వార్డు మెంబర్‌గా గతంలో పనిచేసిన అనితకు గ్రామ సమస్యలపై మంచి అవగాహన ఉంది. ఎక్కడ రోడ్లు దెబ్బతిన్నాయి, ఏ వార్డులో త్రాగునీరు సమస్య ఉంది, ఎవరికెవరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరలేదు అన్నింటిపై ఆమెకు స్పష్టత ఉంది. విద్యావంతురాలైన ఆమె పరిపాలనా తీరుపై కూడా మంచి పట్టు కలిగి ఉంది. అనిత నామినేషన్‌తో గ్రామంలో ప్రత్యేకంగా చర్చనీయాంశమవుతున్న విషయం ఆమె కులాంతర ప్రేమ వివాహం. కులం అనే గీతలు గీసుకునే కాలంలో ప్రేమతో, నమ్మకంతో తీసుకున్న ఆమె నిర్ణయం ప్రజల్లో ఆసక్తికరంగా మారింది. భర్త విజయ్ కుమార్ ప్రతి అడుగులోనూ తనకు అండగా నిలుస్తున్నారని అనిత తెలిపారు. సమానత్వాన్ని నమ్మే తన జీవన విధానం పరిపాలనలో కూడా కనిపిస్తుందని ఆమె మాటల్లో స్పష్టమైంది. అనితకు గ్రామంతో కుటుంబపూర్వక అనుబంధం గట్టిగానే ఉంది. ఆమె అమ్మగారు, అత్తగారు ఇద్దరూ ధర్మసాగర్ గ్రామస్తులు కావడం ఆమెకు అదనపు బలం. గ్రామం ఇచ్చిన ప్రేమ, విలువలు తనను ప్రజాసేవ దారిలో నడిపిస్తున్నాయని చెప్పింది. ఎన్నికల్లో గెలిస్తే అవినీతి లేని పరిపాలన, ప్రతి కుటుంబానికి అభివృద్ధి, ప్రతి వార్డు సమస్యపై ప్రత్యేక దృష్టితన ప్రధాన లక్ష్యాలేనని అనిత వివరించారు. సిసి రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, త్రాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక వసతుల అభివృద్ధిపై ప్రాధాన్యతనిస్తానని ఆమె పేర్కొన్నారు. అలాగే ధర్మసాగర్ రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే మాటల్లో కాదు పనుల్లో ధర్మసాగర్ అభివృద్ధి కనిపించేలా చేస్తా. మీరు నాపై నమ్మకం ఉంచండి" అని అనిత గ్రామస్థులను కోరుకున్నారు. సమానత్వం, ప్రేమ, పరిపాలనా అనుభవం, గ్రామంపై ఉన్న బంధంఈ విలువలన్నీ కలిసి మర్రిపల్లి అనితను ధర్మసాగర్‌లో కొత్త మార్పులకు ప్రతీకగా నిలబెడుతున్నాయి.

# కారులో కుక్కతో పార్లమెంట్‌కు రేణుకాచౌదరి

### అభ్యంతరం చెప్పిన బిజెపి ఎంపిలు

**న్యూఢిల్లీ,డిసెంబర్1 (జర్నలిస్ట్ వార్త):** పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజైన సోమవారంనాడు ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి కారులో ఒక కుక్కను పార్లమెంటు ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఇది గమనించిన భద్రతాసిబ్బంది ఆ కుక్కను తిరిగి ఆమె నివాసానికి పంపేశారు. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇది ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక అధికారాలను దుర్వినియోగం చేయడమమే అవుతుందని విమర్శించింది. అయితే దీనిపై రేణుకా చౌదరి ఘాటుగా స్పందించారు. 'ఒక మూగజీవి కారులో ఉంటే వారికి ఎందుకు అంత ఇబ్బంది? దీనిపై ఏదైనా చట్టం ఉందా? నేను వస్తుండగా దారిలో ఒక స్కూటరు, కారు ఢీకొన్నాయి. చిన్న కుక్క రోడ్డుపై తిరుగుతోంది. దానికి దెబ్బతగిలి ఉంటుందని అనిపించి దానిని కారులో ఎక్కించుకున్నాను. నేరుగా పార్లమెంటుకు వచ్చాను. వెంటనే దాన్ని వెనక్కి పంపించేశాను. కారు వదిలిపెట్టినట్టే కుక్క విషయంలోనూ చేశాను. దీనిపై చర్చించేదేముంది? కుక్కపిల్ల ఎవరినీ కరవదు. నిజంగా కాట్లు పడిన వారు పార్లమెంటులో కూర్చున్నారు. వాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మేము మూగజీవాలను ప్రేమిస్తాం. పార్లమెంటులో కూర్చుని ప్రతిరోజూ మాపై విరుచుకుపడే వాళ్ల గురించి మేము మాట్లాడదలచు కోలేదని అన్నారు. రేణుకాచౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టారు. పెంపుడు జంతువులను పార్లమెంటుకు తీసుకురావడం ఎంపీలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులను దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. జవాబుదారీతనం అనేది తప్పనిసరిగా ఉండాల్సిందేనని పేర్కొన్నారు.